క్లుప్తంగా

ఘనంగా రామాలయ వార్షికోత్సవం



పాలమూరులో కల్యాణమూర్తులను దర్శించుకుంటున్న భక్తులు

పాలకొల్లు అర్బన్: మండలంలోని పాలమూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోదండ రామాలయంలో 9వ వార్షికోత్సవాన్ని గురువారం భక్తులు ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుడు పనతుల వీరవెంకట అంజికుమార్(అంజి), ఉమారాణి దంపతులు సీతారాముల కల్యాణం నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో అన్నసమారాధన నిర్వహించారు.

పదవిని బాధ్యతగా స్వీకరిస్తేనే పార్టీకి న్యాయం



బుచ్చిరాజును కలిసి కృతజ్ఞతలు చెబుతున్న లంక చిరంజీవి

యలమంచిలి: పదవులను అలంకారప్రాయంగా చూడకుండా బాధ్యతగా స్వీకరిస్తేనే తీసుకున్న పదవికి న్యాయం చేసినట్లవుతుందని వైఎస్సార్ సీపీ యలమంచిలి మండల కన్వీనర్ పాత్తూరి బుచ్చిరాజు అన్నారు. యలమంచిలి మండల యూత్ అధ్యక్షుడిగా నియమితులైన లంక చిరంజీవి గురువారం బుచ్చిరాజును మర్యాపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉచ్చుల స్టాలిన్, కల్యాణం గంగాధరరావు, వీరా ఉమాశంకర్, మందా హరికుమార్, జవదాల సువర్ణరాజు, మోకా ప్రేమ్‌చంద్, కుక్కల బాలచంద్రన్, తదితరులు పాల్గొన్నారు.

చీఫ్‌విప్ ప్రసాదరాజును కలిసిన ఎంపీడీఓ

నరసాపురం రూరల్: నరసాపురం ఎంపీడీఓగా ఎంవీ రమణారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసాదరాజు మండలంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన లబ్ధిదారులకు నూరు శాతం అర్హులకు అందేలా చూడాలని సూచించారు.

స్టడీ మెటీరియల్ అందజేత



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: విద్యార్థి దశ నుంచే వృత్తి నైపుణ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని రాయల్ క్లబ్ చైర్మన్, వైఎస్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు అన్నారు. గురువారం నరసాపురం మండలం యర్రంశెట్టివారిపాలెం గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సమకూర్చిన విజయీభవ స్టడీ మెటీరియల్, రాయల్ క్లబ్ సమకూర్చిన నిఘంటువులను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ యర్రంశెట్టి శేషమాంబ, ఉపసర్పంచ్ తెలగంశెట్టి శ్రీదేవి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి బాబులు, హెచ్ఎం కోలపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వాలీబాల్ విజేత పాలమూరు

పెనుగొండ: ఆడుదాం ఆంధ్రా వాలీబాల్ జట్టు విజేతలుగా పాలమూరు, ఆచంట జట్టులు నిలిచాయి. గురువారం కొడమంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఫైనల్ పోటీల్లో పాలమూరు, ఆచంట జట్టులు పోటీ పడగా పాలమూరు విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది, రెండో స్థానంలో ఆచంట జట్టు నిలిచింది. విజేతలను ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్ అభినందించారు.

ఊపందుకున్న ఉపాధి పనులు

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి పనులు ఊపందుకున్నాయి. శివారు ప్రాంతాలకు పూర్తిస్థాయిలో నీరందేలా పంట బోదెలు తవ్వకం పనులు చేపట్టారు. గురువారం మొగల్తూరు గ్రామంలోని కొండావారిపాలెం, గోడావారిపాలెం, నక్కావారిపాలెం, ఇంజేటివారి పాలెం ప్రాంతాల్లో పంట బోదె తవ్వకం పనులు చేపట్టామని ఇన్‌చార్జ్ ఏపీఎం వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలోని 17 గ్రామాలకు సంబంధించి పంటబోదెల ద్వారా నీరందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకూ ప్రాధాన్యం

యలమంచిలి: రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకూ జగనన్న ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని నరసాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసారాజు అన్నారు. మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని గుంపర్రు గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని నారినమెరక గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రంతోపాటు వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను, పెనుమర్రు గ్రామంలో సచివాలయం భవనాన్ని, ఆర్యపేట, యలమంచిలి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలనే కాకుండా ఇవ్వని వాగ్దానాలను కూడా నూరు శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) మాట్లాడుతూ మన రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే మరొకసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీపీ రావూరి వెంకటరమణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాత్తూరి బుచ్చిరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ ఓదూరి భాస్కరరావు, సర్పంచ్‌ల చాంబర్ మండల అధ్యక్షుడు వల్లభు సాయి వెంకట నరసింహారావు, సర్పంచ్‌లు చెల్లింకుల లక్ష్మీ శ్రీనివాస్, తుంగా అమూల్య, వలవల లక్ష్మి, కవురు గోపి, మేడిది విజయ జ్ఞానమణి, ఎంపీటీసీ సభ్యులు కడలి వెంకట సుబ్బలక్ష్మి ఏడుకొండలు, కంబా సత్యశ్రీ, ఇసుకపల్లి శ్రీధర్‌వర్మ, కవురు నాగలక్ష్మి పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

మొగల్తూరు: నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తున్నామని చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. గురువారం మండలంలోని కెపిపాలెం నార్త్, సౌత్, పేరుపాలెం సౌత్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. కేపీ పాలెం నార్త్‌లో రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.20.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాన్ని, బొక్కావారి గూడెంలో రూ.5 లక్షలతో నిర్మించిన స్లాబ్ కల్వర్టును, ఇందిరమ్మ కాలనీలో రూ.10 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అదే గ్రామంలో రూ47.60 లక్షలతో నిర్మించే తాగునీటి పైప్‌లైన్ పనులకు, కేపీ పాలెం సౌత్ గ్రామంలో రూ.90 లక్షలతో ఏర్పాటు చేసే తాగునీటి పైప్‌లైన్ పనులకు పేరుపాలెంసౌత్‌లో రూ.36.6లక్షలతో నిర్మించే ఓహెచ్ఆర్, పైప్‌లైన్ పనులకు, పేరుపాలెం నార్త్‌లో రూ.47.60 లక్షలతో ఏర్పాటు చేసే పైప్‌లైన్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కడలి సోంబాబు తిరుమాని విజయలక్ష్మి, పేరుపాలెం వెంకన్న, ఎంపీటీసీ సభ్యులు డీవీవీ సత్యనారాయణ, అందే ముక్తేశ్వరరావు, ఎంపీపీ అందే సూర్యావతి, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, కవురు సీతామహలక్ష్మి, నాయకులు ఆండ్రాజు చల్లారావు, అందే భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి రూ.37కోట్లు

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రూ.37కోట్లతో ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం, పైప్‌లైన్ విస్తరణ పనులు చేపట్టినట్లు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. పాలకొల్లు మండలం దిగమర్రులో రూ.12కోట్లతో నిర్మించనున్న పైప్‌లైన్ విస్తరణ పనులకు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపితో కలసి ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో నియోజకవర్గ ప్రజలకు మంచినీటి ఎద్దడి లేకుండా రక్షిత మంచినీటి పథకాల అభివృద్ధి ద్వారా శాశ్వతంగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఇటీవల పాలకొల్లు మున్సిపాలిటీలో రూ.15 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. కేంద్రప్రభుత్వం సహకారంతో జల్‌జీవన్ మిషన్ నిధులతో ఇంటింటికీ ఉచితంగా మంచినీటి కుళాయి అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. పాలకొల్లు, పోడూరు, యలమంచిలి మండలాల్లో 60వేలు, 90వేలు లీటర్ల సామర్థ్యంతో 18 ఓవర్‌హెడ్ ట్యాంకులు, 30 కిలోమీటర్ల మేర పైప్‌లైన్‌లను నిర్మించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచన చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఎంపీటీసీ పెదపాటి వెంకటరత్నం, ఉపసర్పంచ్ కొండేటి మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి ఓదూరి రాజా తదితరులు పాల్గొన్నారు.



యలమంచిలి: రైతు భరోసా కేంద్రం శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు, గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



మొగల్తూరు: కేపీ పాలెం నార్త్‌లో ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చీఫ్ విప్ ప్రసాదరాజు



పోడూరు: జిన్నూరులో రక్షిత మంచినీటి పథకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న గుడాల గోపి



పాలకొల్లు అర్బన్: దిగమర్రులో పైప్‌లైన్ విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, గుడాల గోపి

అన్ని గ్రామాలకూ తాగునీరు

పోడూరు: జల్‌జీవన్‌మిషన్ నిధులతో నియోజకవర్గంలో అన్ని గ్రామాలకూ పూర్తిస్థాయిలో తాగునీరు అందించేలా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు అన్నారు. జిన్నూరు గ్రామంలో గురువారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మండలంలోని వివిధ నివాసిత ప్రాంతాల్లో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.10.07కోట్ల వ్యయంతో చేపట్టిన రక్షిత మంచినీటి పథకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి గోపి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, మండల కన్వీనర్ పితాని చిన్నా, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు, ఏఎంసీ డైరెక్టర్ జమ్ము బుజ్జి, గ్రామ కమిటీ అధ్యక్షుడు భూపతిరాజు సూర్పరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన విద్య కోసం కృషి



తూర్పుపాలెంలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్న మాజీ మంత్రి శ్రీ రంగనాథరాజు



తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును కలిసిన బాపూజీపురం వాసులు

పెనుగొండ: పోటీ ప్రపంచంలో ధీటుగా నిలబడేందుకు రాష్ట్రంలోని పేదలకు నాణ్యమైన విద్యనందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం తూర్పుపాలెంలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను అందించారు. పాఠశాల స్థాయి నుంచి సాంకేతిక విద్యనందించడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు కార్పొరేట్ పాఠశాల విద్యార్థులకు ధీటుగా సన్నద్ధం అవుతారన్నారు. నాడు–నేడుతో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడంతో పాటు, ఆంగ్ల విద్యా బోధనతో విద్యార్థులు అభివృద్ధి చెందుతారన్నారు. కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీరబ్రహ్మం, సర్పంచ్‌లు గుబ్బల ఉషారాణి, గుడాల చంటి, పార్టీ నాయకులు గణేషుల సుబ్బారావు, పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే దళితుల అభ్యున్నతి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళితుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం సాయంత్రం తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజును పెనుగొండ బాపూజీపురానికి చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం జగన్ ప్రతీ హామీని నెరవేర్చారన్నారు. కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మేడపాటి సాయి చంద్రమౌళీశ్వర రెడ్డి, విద్యా వసతుల కార్పొరేషన్ డైరెక్టరు కొవ్వూరి వేణుమాధవ రెడ్డి, ఎస్సీ సెల్ మండల కన్వీనరు పలివెల శ్రీను, పార్టీ నాయకులు చెవ్వేటిరాజు, కె.బాబూరావు, మంద రాజు, నాగిశెట్టి కేదారి, సుంకర నాగబాబులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు పెద్దపీట



పేరుపాలెం సభలో మాట్లాడుతున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

మొగల్తూరు: మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మహిళలు రాబోయే ఎన్నికల్లో మద్దతు పలకాలని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు కోరారు. గురువారం పేరుపాలెం సౌత్ గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా నాలుగో విడత విడుదల చేసిన ఆసరా చెక్కును అక్కా చెల్లెమ్మలకు అందజేశారు. ఈ సభలో కేపీ పాలెం నార్త్, కేపీ పాలెం సౌత్, పేరుపాలెం నార్త్, పేరుపాలెం సౌత్, కాళీపట్నం తూర్పు, పడమర, జగన్నాథపురం, కోమటితిప్ప, పాతపాడు, వారతిప్ప, మోడి గ్రామాలకు చెందిన డ్వాక్రా మహిళలకు చెక్కును అందించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ ప్రసాదరాజు మాట్లాడుతూ మొగల్తూరు మండలంలోని 1566 గ్రూపులకు సంబంధించి ,15642 మంది డ్వాక్రా మహిళలకు నాలుగు విడతలుగా రూ.68.49 కోట్లు చెల్లించామన్నారు. ప్రస్తుతం పది గ్రామాలకు సంబంధించి 775 గ్రూపులకు గానూ 7803 మంది అక్కా చెల్లెమ్మలకు రూ.8.39 కోట్లు చొప్పున నాలుగు విడతలుగా రూ.33.57 కోట్లు ఆసరా నిధులను అందించామన్నారు. మహిళలు గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి తేడా గమనించాలని కోరారు. ఈ సందర్భంగా పేరుపాలెంనార్త్ గ్రామానికి చెందిన గిరిజా వరలక్ష్మీ అనారోగ్య కారణంతో వైద్యం చేయించుకోవడంతో ఆమెకు సీఎం సహాయ నిధి నుండి రూ.5.50లక్షల చెక్కును అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ అందే సూర్యావతి, వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు, కవురు సీతామహలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజీ, నాయకులు ఆండ్రాజు చల్లారావు, అందే భుజంగరావు, కర్రి ఏసుబాబు, కొల్లాబత్తుల రవికుమార్, పోతుల రమేష్, ప్రత్తి రాంబాబు, సీతారామరాజు, తిరుమాని నర్సింహమూర్తి, కటికల సూర్యారావు, తన్నీడి గిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం



నరసాపురం: సీనియర్ ఓటర్లను సత్కరిస్తున్న అధికారులు

నరసాపురం: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని నరసాపురం ఆర్డీఓ ఎంఏ అంబరీష్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఓటరు అవగాహనా కార్యక్రమాన్ని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో మాట్లాడుతూ మన పాలకులతో పాటు మన భవిష్యత్‌ను నిర్ణయించుకునే అవకాశాన్ని ఓటు ద్వారా మనకు రాజ్యాంగం కల్పించిందని చెప్పారు. అనంతరం సీనియర్ ఓటర్లను సత్కరించారు. మొగల్తూరు రోడ్డు, అంబేడ్కర్ సెంటర్ మీదుగా ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ షేక్ సయ్యద్ ఫాజిల్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు సెంట్రల్: ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈఆర్ఓ కేసీహెచ్ అప్పారావు అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ పెద్దిరాజు, ఎంపీడీఓ ఎస్.వెంకటేశ్వరరావు, ఎంఈవో–2 శర్మ, ఎలక్షన్ డీటీ బి.సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

పెనుగొండలో..

పెనుగొండ: జాతీయ ఓటర్ల దినోత్సవం పెనుగొండ, ఆచంట మండలాల్లో వేడుకగా నిర్వహించారు. గ్రామాల్లోని పంచాయతీలు, సచివాలయాలవద్ద సీనియర్ ఓటర్లను సత్కరించి, ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించారు. కొడమంచిలిలో సీనియర్ ఓటర్లు నెక్కంటి రామశేఖర్, వట్టి ముత్యాలు, పాతంశెట్టి సుబ్బారావులను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, రామసీత, వీఆర్ఎస్ ప్రియదర్శిని, రజిని, నవీన్‌లు పాల్గొన్నారు. పెనుగొండలో సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ సీనియర్ ఓటరు జవ్వాది నాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు.

యలమంచిలిలో..

యలమంచిలి: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని వైఎస్సార్ సీపీ అడవిపాలెం గ్రామ కమిటీ అధ్యక్షుడు బుంగా జయరాజు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం అడవిపాలెం గ్రామ సచివాలయం వద్ద సీనియర్ ఓటర్లు గోగులమండ నరసింహమూర్తి, బోనం శ్రీరంగనాయకులు, పితాని బోసులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో బొలిశెట్టి రావులియ్య, అంతర్వేది విఘ్నేశ్వరరావు, చెరుకూరి అంజిబాబు పాల్గొన్నారు.

పెనుమంత్రలో..

పెనుమంత్ర: 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే బాధ్యత ప్రభుత్వానిదైతే దానిని సద్వినియోగం చేసుకోవడం ఓటరు బాధ్యత అని మార్టేరు ఎంపీటీసీ సభ్యురాలు కర్రి అనురాధ జోగిరెడ్డి అన్నారు. గురువారం మార్టేరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ వద్ద సర్పంచ్ మట్టాకుమారి అధ్యక్షతన ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, వెలగల నారాయణరెడ్డి, కొవ్వూరు బ్రహ్మేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లు సెంట్రల్: ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



యలమంచిలి: అడవిపాలెంలో సీనియర్ ఓటర్లను సన్మానిస్తున్న గ్రామస్తులు

చిత్తశుద్ధితో చెత్తశుద్ధి

- పాలకొల్లులో పరిష్కారం దిశగా డంపింగ్ యార్డ్ సమస్య
- వేగంగా చెత్త రీసైక్లింగ్



రీ సైక్లింగ్‌కు ముందు కొండలా ఉన్న యడ్లబజారు సెంటర్ డంపింగ్ యార్డ్ (ఫైల్)



రీ సైక్లింగ్ అయిన తరువాత ప్రస్తుతం యడ్లబజారు సెంటర్ డంపింగ్ యార్డ్

పాలకొల్లు సెంట్రల్: పట్టణంలో దీర్ఘకాలంగా ఉన్న డంపింగ్ యార్డు సమస్యకు జగనన్న ప్రభుత్వం పరిష్కారం దిశగా చర్యలు చేపట్టింది. పాలకొల్లు పట్టణం 4.7 కి.మీటర్ల పరిధిలో 31 వార్డులు ఉన్నాయి. జనాభా సుమారు 80 వేల మంది వరకూ ఉన్నారు. రోజుకు పట్టణంలో 40 టన్నుల చెత్త సేకరిస్తున్నారు. ఎప్పటి నుంచో చెత్త పేరుకుపోవడంతో స్థానిక యడ్లబజారు సెంటర్, రామయ్యహాలు ప్రాంతాల్లో డంపింగ్ యార్డులు కొండల్లా కనిపించాయి. నాలుగేళ్ల క్రితం పట్టణ పరిసర గ్రామాలు పట్టణంలో విలీనం చేయడంతో పట్టణ పరిధి సుమారు 25 కిలో మీటర్లు, 35 వార్డులుగా విభజించారు. జనాభా లక్షకు పైగా చేరుకోనుంది. విలీన గ్రామాల ప్రక్రియ కోర్టులో ఉండడంతో ప్రస్తుతానికి పాత లెక్కల ప్రకారమే పరిపాలన సాగుతుంది. విలీన గ్రామాలు ప్రక్రియ మొదలైతే పట్టణంలో డంపింగ్ సమస్య మరింత జఠిలమయ్యేది. ఈ లెక్కలన్నిటిని దృష్టిలో పెట్టుకుని జగనన్న ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టడంతో డంపింగ్ సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు.

కోర్టుల్లో కేసులు

రీ సైక్లింగ్ చేసే ప్రాసెసింగ్ యూనిట్ అంతా ఒక చోట ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం యలమంచిలి మండలం కొంతేరు గ్రామంలో సుమారు నాలుగెకరాలు భూమిని కొనుగోలు చేశారు. ఇందులో కొందరు రాజకీయ లబ్ధికోసం రాజకీయం చేస్తూ ఇక్కడ చెత్త కేంద్రం పెడితే అంతా వాసన వచ్చేస్తుందని కోర్టుకు వెళ్లి అక్కడ చెత్త రీ సైక్లింగ్ యూనిట్‌ను పెట్టకుండా నిలుపుదల చేశారు.

వేగంగా రీ సైక్లింగ్....

పట్టణంలో యడ్లబజారు సెంటర్, రామయ్య హాలు ప్రాంతాల్లో రెండు డంపింగ్ యార్డులు ఉన్నాయి. యడ్లబజారులో ఉన్న డంపింగ్ యార్డులో సుమారు 30 వేల టన్నులు, రామయ్య హాలులో సుమారు 25 వేల టన్నులు చెత్త ఉంటుందని మునిసిపల్ అధికారులు అంచనాలు వేశారు. రీ సైక్లింగ్ ప్రాసెస్ గుంటూరుకు చెందిన అవినాష్ ఏజెన్సీస్ సంస్థకు అప్పగించారు. గత రెండు నెలలుగా ఈ సంస్థ పట్టణంలో యడ్లబజారు సెంటర్‌లో ఉన్న డంపింగ్ యార్డులో రీ సైక్లింగ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేశారు. రోజుకు సుమారు 300 నుండి 500 టన్నులు వరకూ రీ సైక్లింగ్ చేస్తున్నారు. లెగసీ వేస్ట్‌ను రీసైక్లింగ్ చేయగా వచ్చిన ప్లాస్టిక్ (ఆర్‌డీఎఫ్), మట్టి (–10), బ్లాక్ సాయిల్ (–40) ల కింద మూడు విభాగాలుగా విభజిస్తున్నారు. ప్లాస్టిక్‌ను గుంటూరుకు చెందిన జిందాల్ సంస్థకు తరలిస్తున్నారు. (–10) మట్టిని ఎరువుగా వాడుకోవడానికి ఉపయోగించవచ్చని చెప్తున్నారు. అలాగే (–40) బ్లాక్ సాయిల్‌ను మునిసిపల్ రిజర్వ్ స్థలాల్లో ఫిల్లింగ్ చేస్తున్నారు. ఈ ప్రక్రియతో పట్టణంలో డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం అవుతుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.



రిజర్వ్ స్థలంలో బ్లాక్ సాయిల్ వేస్తున్న దృశ్యం



చెత్తను అధునాతన యంత్రాలతో రీసైక్లింగ్ చేస్తున్న దృశ్యం

డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం



డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం అవుతుంది. గత రెండు నెలలుగా అవినాష్ ఏజన్సీస్ ద్వారా లెగసి వేస్ట్ రీ సైక్లింగ్ చేస్తున్నాం. ఇప్పటికి యడ్లబజారు సెంటర్‌లో ఉన్న డంపింగ్ యార్డు 50 శాతం పూర్తయ్యింది. మరో రెండు నెలల్లో ఇక్కడ మొత్తం క్లియర్ చేస్తాం.

– బీఆర్ఎస్ శేషాద్రి, మునిసిపల్ కమిషనర్

పొగ సమస్యకు చెక్



యడ్ల బజారు, రామయ్య హాలు ప్రాంతాల్లో ఉండాలంటే భయం వేసేది. చెత్తకు పరిష్కారం మార్గం లేకపోవడం వల్ల శానిటరీ కార్మికులు డంపింగ్ యార్డుల వద్ద రోడ్డుపైనే చెత్తను వేసేవారు. కొందరు ఆకతాయిలు వాటిలో అగ్గిపుల్ల వేసి తగులబెట్టేవారు. దానితో పొగ వ్యాపించి ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడేవాళ్లం. ఇన్నాళ్లకు డంపింగ్ యార్డు విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పొగ సమస్యకు చెక్ పడనుంది.

– కుంపట్ల రమేష్, యడ్లబజారు సెంటర్